జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 04-5-2025 పేజీలు : 8

## భార్య హత్యకేసులో భర్త అరెస్ట్

- పథకం ప్రకారమే హత్య..ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం
- ఆర్థికపరమైన సమస్యలు,సంతానం కాలేదని..
- కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్



కొడిమ్యాల,మే 03,(ప్రజాజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మమత హత్య కేసులో నిందితుడైన భర్త మహేందర్ ను శనివారం అరెస్టు చేసినట్లు జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ నీలం రవి,ఎస్సై సందీప్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మహేందర్ కు గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ పద్మ కు ఇరువై సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.

మిగతా 4లో...

# దంచికొడుతున్న ఎండలు



సిరిసిల్ల : ఎండలు దంచి కోడుతున్నాయి.. సూర్యుడి ప్రతాపానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో మధ్యాహ్నం వేళల్లో రోడ్లపై జనసంచారం లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి. జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు పైనే నమోదవుతూ ఆరెంజ్ జోన్‌లో సిరిసిల్ల నిలుస్తోంది. జిల్లాలో మండలాల్లో ప్రాంతాల వారీగా ఎండ తీవ్రత వేర్వేరుగా ఉంటోంది. ఆటోమెటిక్ వెదర్ స్టేషన్‌ల ద్వారా వాతావరణ శాఖ లెక్కలు వేస్తూ హెచ్చరికలు జారీ చేస్తోంది. జిల్లాలో శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 43.8 డిగ్రీలు నమోదైంది. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. జిల్లాలో ఉదయం 9 దాటిందంటేనే ఎండ వేడికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు రావడానికి జనం జంకుతున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాల్లో జన సంచారం లేక ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. శనివారం మధ్యాహ్నం జిల్లాలో రుద్రంగిలో 43.8, చందుర్తిలో 43.7, కోనరావుపేటలో 43.7, ఎల్లారెడ్డిపేటలో 43.7, గంభీరావుపేటలో 43.7, వేములవాడ రూరల్‌లో 43.6, బోయినపల్లిలో 43.6, వీర్నపల్లిలో 43.3, ఇల్లంతకుంటలో 41.8, ముస్తాబాద్‌లో 41.6, సిరిసిల్లలో 41.5, వేములవాడలో 41.1, తంగళ్లపల్లిలో 40.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ గరిష్ఠ ఉష్ణోగ్రత 43.8 దాటింది. మండలాలు, ప్రాంతాల్లో ఉష్ణోగ్రతల్లో తేడాలు ఉంటాయి. ఎండను ఆటోమెటిక్ వెదర్ స్టేషన్ల ద్వారా అధికార యంత్రాంగం లెక్కిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 21వెదర్ స్టేషన్లు ఉన్నాయి. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్ల పట్టణం, పెద్దూర్, కోనరావుపేటలో మర్తనపేట, చందుర్తిలో మర్రిగడ్డ, వేములవాడ రూరల్‌లో వట్టెంల, మల్లారం, వీర్నపల్లి మండంలో వీర్నపల్లి, తంగళ్లపల్లి మండలంలో నేరేళ్ల, ఇల్లంతకుంట మండలంలో కందికట్కూర్, ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్, ముస్తాబాద్ మండలం అవునూర్, నామాపూర్, వేములవాడ మండలంలో నాంపల్లి, కోనరావుపేట ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లు ఉన్నాయి.

8 లో..





ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

- అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలి..
- తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలి
- విస్తృతంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి
- ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి..

6 లో..



## నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి
కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు
ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మిగతా 3లో...

# నీట్ పరీక్షకు భద్రత ఏర్పాట్లు

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), మే 3:** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రంలో నేడు నిర్వహించనున్న నీట్ నిర్వహణకు మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 04 పరీక్ష కేంద్రాలు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, డిగ్రీ కాలేజ్ లోని పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. మంచిర్యాల్ లో నాలుగు సెంటర్లలో నీట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, నీట్ పరీక్ష ను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించడం లో భాగంగా సెంటర్లను విజిట్ చేయడానికి రావడం జరిగింది అన్నారు. నాలుగు సెంటర్లలో 1224 మంది స్టూడెంట్స్ ఉన్నారు వాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందనీ ,పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏరియాలలో 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకుండా చూస్తాము. సెక్టార్ సూపర్డెంట్ తో మాట్లాడడం జరిగింది. లోపల ఉన్న అన్ని సిస్టమ్స్ ఇన్విజి లెటర్స్ అందరికీ కూడా ప్రత్యేకంగా ఇన్స్టక్షన్స్ లను కమిటీ ద్వారా



ఇస్తారు. పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా బయట వారిని తనిఖీ చేసి లోపలికి పంపడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేస్తాము అని సీపీ తెలిపారు. విద్యార్థులు సెంటర్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని, విద్యార్థులకు తల్లితండ్రులు పరీక్ష కేంద్రాలకు అనుమతి సమయం కన్నా ముందుగా వచ్చి పోలీస్ వారికీ సహకరించగలరు అని సూచించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ పూరషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సులో నిర్వహణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**3 బృందాలతో ప్రతి గ్రామంలో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి**

**ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మే -03:** ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 5 నుంచి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పెద్దపెల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రత్యేక అధికారిగా ఉంటూ పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీ లో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఎలిగేడు తహసిల్దార్ ఎం.డి బషీరుద్దీన్ ఆధ్వర్యంలోని టీం -1 ఎలిగేడు గ్రామంలో మే 5,6 తేదీలలో, లాలపల్లి గ్రామంలో మే 7,8 తేదీలలో, నారాయణ పల్లి గ్రామంలో మే 9,12 తేదీలలో, శివ పల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ (తహసిల్దార్ క్యాడర్) బి.యక్కన్న ఆధ్వర్యంలో టీం-2 బుర్హాన్ మియాపేట గ్రామంలో మే 5,6 తేదీలలో, నర్సాపూర్ గ్రామంలో మే 7,8 తేదీలలో, సుల్తాన్ పూర్ గ్రామంలో మే 9,12 తేదీలలో, లోకాపేట గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు



నిర్వహిస్తారని తెలిపారు. కలెక్టరేట్ నాయబ్ తహసిల్దార్ ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో టీం-3 దూళికట్ట గ్రామంలో మే 9,12 తేదీలలో, ర్యాకాదేవపల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో , రాముల పల్లి గ్రామంలో మే 15,16 తేదీలలో, ముప్పిరి తోట గ్రామంలో మే 17,19 తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారం పై ఎలిగేడు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎలిగేడు మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో డబ్బు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని, రెవెన్యూ సదస్సుల అంశం ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్,ఎలిగేడు తాహసిల్దార్ బషీరో ద్దీన్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , మే -03:** సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శిన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి పురస్కారం

# అందుకున్న గొల్లపెల్లి నరేష్

## సమాజ సేవలకు గుర్తింపు



**చొప్పదండి, మే3 (ప్రజా జ్యోతి):** సమాజంలో తాను అందిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, బ్లడ్ డొనేషన్ మోటి వేటర్ గొల్లపెల్లి నరేష్ కు జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కారం అందచేశారు. ఈ అవార్డును హైదరాబాద్ నెహ్రూఆడిటోరియం లో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐ .ఏ .ఎస్ .చేతులమీదుగాఅందుకున్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్, ప్రెసిడెంట్ జే.బాలు మాట్లాడుతూ సంస్థ సభ్యులు నరేష్ చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరారు. పురస్కార గ్రహీత నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత కలిగి ఉంటూ,వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు.

## మేడే స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం

**జమ్మికుంట,మే3 (ప్రజాజ్యోతి):**




మేడే ఉత్సవాల్లో భాగంగా అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం ఎ ఐ సి టి యు జమ్మికుంట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మేడే జెండా ను కొత్తపల్లి లో శనివారం ఆవిష్కరణ చేశారు... జెండా ను కార్మిక నాయకులు వలిపిరెడ్డి లింగస్వామి ఆవిష్కరణ చేశారు. అనంతరం కామ్రేడ్ సరోజ మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాయాలని అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకుని వచ్చింది అని, పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడులు గా మార్చి సంఘటిత, అసంఘటిత కార్మికులను దోపిడీ చేస్తున్న తీరు కు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తి తో పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంద భద్రయ్య, వల్లెపు నవిత, వలిపి రెడ్డి లక్ష్మి, పిట్టల తిరుపతి, యం డి అఫ్జల్, ఆడెపు రాజనర్సు , పి. మహేష్, పిట్టల సుజాత,శనిగరపు లత, లత,శారద, సునిత సి హెచ్ శ్రీనివాస్,యం.శ్యాం తదితరులు పాల్గొన్నారు...

# కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే -03:**



కృత్రిమ మేధా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. కృత్రిమ మీద వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణ అంశం పై తీసుకునే చర్యల గురించి నీర్ ఇంటరాక్టివ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్, రామగిరి, మంథని ,ముత్తారం మండలాల్లో ఉన్న ఆవుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధ ను వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 4 మండలాల్లో ఉన్న ఆవుల వివరాలు, వాటి యజమాన్య రైతుల వివరాలు సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆవులను పరిశీలించి కృత్రిమ మేధను వినియోగిస్తూ ఆవులకు వచ్చే గాలికుంట, లంగ్ ఇన్ఫెక్షన్ మొదలగు రోగాలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందజేయడం ద్వారా ఆవుల సంరక్షణకు బాటిల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్,మీరు ఇంటరాక్టివ్ సంస్థ సీఈఓ జయశంకర్, పాల్గొన్నారు.

## మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం

### జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , మే- 03:**



మే 4 నుంచి మే 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కస్తూరిబాబ్ గాంధీ బాలిక విద్యాలయంలో గర్ల్స్ కోసం 15 రోజులపాటు నాలుగు నుంచి 20 వరకు సంగీతం నృత్యం చిత్రలేఖనం కంప్యూటర్ నైపుణ్యాలు అకాడమిక్ ఎన్రీచ్మెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ , గణితం, శారీరక అభివృద్ధి, యోగ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు వేసవి శిబిరాన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు వినియోగించుకోవాలని , ఈ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చని శిక్షణ ఇచ్చే వారికి గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు 7661023766 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎస్ఎస్ డబ్ల్యుజేఏ నాయకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 3:**




హైదరాబాద్‌లోని బేగంపేట అంతర్జాతీయ విమానశ్రమంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ ఆహ్వానం మేరకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్వర బ్రహ్మ ఇంటర్నేషనల్ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీ ఆర్టిస్ట్ జె.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు కట్కూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్, కాదాసి స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ శాలువా కప్పి సన్మానించారు.

## పారిశుద్ధ్య కార్మికులు నిరసన

**మెట్ పల్లి ప్రతినిధి, మే 3, ప్రజాజ్యోతి :**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు నిరసన చేపట్టడం జరిగింది.రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని జీతాలు లేక ఇల్లు గడవడం ఇబ్బంది ఉందని ఆవేదన చేయడం జరిగింది, వెంటనే జీతాలు చెల్లించాలని, విదులను బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు నిరసనగా పట్టణంలోని మార్కెట్ లో భిక్షాటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల లక్ష్మణ్ మున్సిపల్ కార్మిక సంఘం కార్మికులందరూ పాల్గొనడం జరిగింది. ఇందుకు సానుకూలంగా కమిషనర్ టీ మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ వచ్చి మీకు సాయంత్రం వరకు ఒక నెల ఏప్రిల్ జీతం వేస్తానని ఆమె ఇవ్వడంతో సమ్మె విరమించడం జరిగింది.

# నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**

**కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా వాహనాలు హమాలీల కొరత రాకుండా చర్యలు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 03:**

యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి , పెద్దపల్లి మండలం లోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హామాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్



సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాలకుర్తి తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలను ఏర్పాటు చేయాలి**

**ధాన్యం కొనుగోలు పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 03:**

యాసంగి పంట కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పురోగతి పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు జిల్లాలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కూడా లిఫ్ట్ చేయడం లేదని, అకాల వర్షాలు కురిస్తే అనవసరంగా నష్టం వస్తుందని, హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల సమస్య అధికంగా ఉంటుందని, ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హామీలీలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యతా ప్రమాణాలు



పరిశీలించి కొనుగోలు చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా కోత విధించవచ్చని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఉందని , గతంతో పోల్చితే దిగుబడి ముందుగానే వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి ఓ శ్రీ మాల, డి ఎ వో ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సోదరులు తేడాను గమనించాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కోనరావుపేట:మే.3(ప్రజా జ్యోతి)**

నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కోనుగోలు చేస్తామని రైతులు అనవసర ఆందోళన చెందవద్దని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు మండలంలోని నాగారం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్లు కొనుగోలు జరుగుతుందని రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు రైతు సోదరులు వడ్ల కొనుగోలులో టిఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ ప్రజా పాలనలో తేడాను గమనించాలని కోరారు ధాన్యం కొనుగోలు పట్ల రాజకీయాల కోసం రైతులను అనవసర ఆందోళనకు గురి చేయవద్దని అన్నారు అతని వెంట కానరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య డైరెక్టర్ అప్పల నాగభూషణం నాయకులు భాస్కర్ తదితరులు ఉన్నారు



# ధూప దీప నైవేద్య పథకంలో అవకాశం కల్పించండి

**దశాబ్దాల కాలంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు..**

**ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న ఇల్లెందుల రాజయ్య,కొత్తపల్లి రవీంద్ర చారి...**

**చిగురుమామిడి మే 03(ప్రజా జ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దూపదీప నైవేద్య పథకానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఓగులాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను ఎంపిక చేయాలని ఆలయాల అర్చకులు ఇల్లెందుల రాజయ్య,కొత్తపల్లి రవీంద్ర చారి, గ్రామాల ప్రజలు,భక్తులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. శనివారం వారు మాట్లాడుతూ ఓగులాపూర్,ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీఆంజనేయ స్వామి ఆలయాల్లో దశాబ్దాల కాలంగా అర్చకత్వం చేస్తున్నామని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన తమను గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం తమను గుర్తించి ఓగులాపూర్, ఉల్లంపల్లి గ్రామాల్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలను ధూప దీప నైవేద్య పథకంలో చేర్చి తమను ఆదుకోవాలని దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖను,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వారు కోరారు.ధూప దీప నైవేద్య పథకంలో అర్హత కలిగిన ఆలయాలను గుర్తించి ఆలయాలకు నెలకు 4వేలు, అర్చకునికి



నెలకు 6వేలు ఎండోమెంట్ తరఫున అందిస్తున్నట్లు వారు చెప్పారు. అన్ని అర్హతలు ఉన్న తమ ఆలయాలను గుర్తించి తమను ఎంపిక చేయాలని రాజయ్య,రవీంద్ర చారి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఆర్టీసీ సమ్మె కేసులు ఎత్తివేయించండి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి

**జగిత్యాల టౌన్ మే 03 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు 2019 లో నిర్వహించిన సమ్మె కాలం నాటి అక్రమ కేసులను ఈ ప్రభుత్వం ద్వారా ఎత్తివేయించాలని ప్రముఖ ఉద్యమ కారులు మహంకాళి రాజన్న, చుక్క గంగారెడ్డి లు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు శనివారం విజ్ఞప్తి చేశారు. జగిత్యాల పట్టణ పోలీసులు అక్రమంగా ఎలాంటి నేరాలు చేయకపోయినా ఆర్టీసీ కార్మికులపై, ఉద్యమకారులపై తప్పుడు కేసులు నమోదు చేశారని వారు ఎమ్మెల్యే కు వివరించారు. అప్పటి పోలీస్ అధికారులు పెట్టిన మూడు అక్రమ కేసుల ద్వారా మొత్తం 43 మంది గత ఐదు ఏండ్లుగా జగిత్యాల కోర్టుకు హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో జారీ చేయించి



ఇట్టి అక్రమ కేసులను ఎత్తి వేయించాలని వారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కోరారు.

# భార్య హత్యకేసులో భర్త అరెస్ట్

**- పథకం ప్రకారమే హత్య..ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం**

**- ఆర్థికపరమైన సమస్యలు,సంతానం కాలేదని.. - కేసు వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘుచందర్**

**కొడిమ్యాల,మే 03,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మమత హత్య కేసులో నిందితుడైన భర్త మహేందర్ ను శనివారం అరెస్టు చేసినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ నీలం రవి,ఎస్సై సందీప్ తో




కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన ఆవుదుర్తి మహేందర్ కు గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన రాచకొండ పద్మ కు ఇరువై సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.ఇరువై సంవత్సరాల వీరి కాపురంలో సంతానం కలగక పోవడం తన తల్లితండ్రులతో ఆర్థిక పరమైన గొడవలు జరుగుతున్న క్రమంలో అసలు గొడవకు మమతనే కారణమని తన పెళ్లి సమయంలో కట్న కానుకలు తక్కువ ఇచ్చారని నిందితుని తల్లి తండ్రులతో పాటు తమ్ములు మమత ను వేధించసాగారు.ఈ క్రమంలో నిందితునికి ఆర్థిక ఇబ్బందులు రెట్టింపు కావడంతో గత కొద్ది రోజులుగా మమత కరీంనగర్ లోని ఒక షాపింగ్ మాల్ లో ఉద్యోగం చేస్తోంది.తను చేస్తున్న పని ద్వారా వచ్చిన జీతం డబ్బులు కూడా భర్తకు ఇచ్చేది.ఇరువై రోజుల క్రితం మమత స్వగ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా జరిగింది.భార్యను బాగా చూసుకుంటానని పెద్దలకు మాటిచ్చి కరీంనగర్ లో తాము నివాసం ఉంటున్న అద్దె ఇంటికి వెళ్ళారు.అప్పులు తీర్చేందుకు వేరే మార్గం లేక భార్య ఒంటి పైనున్న పుస్తేల తాడు ఇవ్వాలని అడుగగా అందుకు మమత ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పడంతో ఎలాగైనా ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో మహేందర్ తన భార్య మమతను తను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఏప్రిల్ 26వ తేదీన వేములవాడ రాజన్న ఆలయానికి,నల్లగొండ నరసింహ స్వామి ఆలయాలకి తీసుకువెళ్లి అక్కడి నుండి కొడిమ్యాల లోని తమ స్వంత ఇంటికి తీసుకొని వెళ్ళి నైలాన్ తాడుతో మమత మెడకు ఉరి వేసి చంపి ఆత్మహత్య గా చిత్రీకరించే ప్రయత్నం చేసి ఇంటికి తాళం వేసి పరారయ్యాడు.మమత మెడలో ఉన్న పుస్తెల తాడును తీసుకొని వెళ్ళి గంగాధర లోని ముత్తూట్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో కొన్ని అప్పులు తీర్చుకున్నాడు.మమత తల్లి రాచకొండ పద్మ ఇచ్చిన పిర్యాదు మేరకు ఆవుదుర్తి మహేందర్ ను శనివారం అరెస్ట్ చేసిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద

# ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు

**సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు**

**ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు...**



**చిగురుమామిడి మే 03(ప్రజా జ్యోతి)**
కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆలయ నిర్మాణం పనులు పూర్తవుతున్నాయని, త్వరలోనే ఆలయ ప్రతిష్ట జరుగుతుందని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని పేర్కొన్నారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్, సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

## వేజ్-నాన్ వెజ్ సమీకృత మార్కెట్ సముదాయాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి (మే 03)ప్రజా జ్యోతి**



జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని వేజ్-నాన్ వెజ్ సమీకృత మార్కెట్ సముదాయాన్ని అమృత్ స్కిం కింద నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.అనంతరం ధారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ధర్మపురి ఆధ్వర్యంలో ధర్మపురి బస్ స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలోని వేజ్-నాన్ వెజ్ సమీకృత మార్కెట్ సముదాయాన్ని అధికారులతో కలిసి శనివారం రోజు పరిశీలించడం జరిగిందని,గత ప్రభుత్వంలో ఉన్న పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన మార్కెట్ నిర్మాణం సరిగా లేక దాన్ని ఎవరు వాడటం లేదని,గొప్పలు చెప్పుకునే గత ప్రభుత్వ పాలకులు 5 కోట్లతో నిర్మాణం చేపట్టాం అని 3 కోట్లతో షెడ్ నిర్మాణం చేపట్టాం,2 కోట్లతో గద్దెలు నిర్మించాం అని చెప్పిన పాలకులు వాటిని ఎంత మంది వినియోగించుకుంటున్నారో ఒక్కసారి తెలుసుకోవాలని,దీని పైన మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తో మాట్లాడటం జరిగిందని అధికారులతో చర్చించి ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా నడుచుకోవాలని ఈసందర్భంగా సూచించారు.

# అనుమతి లేని వాహనాలపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు

**ఎస్సై కిరణ్ కుమార్**



**మెట్ పల్లి ప్రతినిధి, మే 3, (ప్రజాజ్యోతి :** పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులు ఎవరైనా తమ వాహనాలకి ముందు వెనుక సరియైన నంబర్ ప్లేట్ లను సోమవారం లోపు వేసుకోకుండా వాహనాలను నడిపినట్లు అయితే అట్టి వాహనాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని మెట్ పల్లి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కిరణ్ కుమార్ తెలిపినారు. అంతేకాకుండా హెల్మెట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారి తల్లిదండ్రులపైన చర్యలు తీసుకోనే అవకాశం ఉన్నందున మైనర్ల తల్లిదండ్రులు గమనించగలరు. రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రజలందరూ పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ వారికి సహకరించగలరని తెలిపినారు.

## స్వామి వారి నవరాత్రుల సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి (మే 03)ప్రజా జ్యోతి :** శనివారం రోజున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను విప్ లక్ష్మణ్ కుమార్ కు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ధర్మపురి నియోజకవర్గంలో పర్యటన

**ఏర్పాట్లను పర్యవేక్షించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి (మే 03)ప్రజా జ్యోతి :** మేనెల 5వ తేది సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననుండగా కార్యక్రమం ఏర్పాట్లను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు,మండల నాయకులతో కలిసి పర్యవేక్షించారు.

# భూభారతి చట్టంతో సమస్యలు పరిష్కారం

**మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యా టౌన్,మే 3, (ప్రజాజ్యోతి)** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి చట్టం అమలు విషయంలో ధర్మపురి నియోజకవర్గం నుండి బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి,రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ కి జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలుపుతున్నామని,గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ధరణి కారణంగా ఎంతో మంది రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని,అట్టి సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంలో భూ భారతి చట్టం అమలు చేయడం జరిగింది,ఒక కొత్త చట్టాన్ని అమలు చేస్తున్నప్పుడు కొన్ని కొన్ని ఇబ్బందులు,పొరపాట్లు జరగడం సహజమని వాటన్నింటిని సరిదిద్దుకుంటూ ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అట్టి చట్టాన్ని రద్దు చేసి భూ భారతి చట్టన్నీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి అమలు చేయడం జరిగిందని,అదే విధంగా ఇటీవల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్మీట్ లో ధర్మపురి నియోజకవర్గంలోని స్థంభంపెల్లిలో మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీని వేరే నియోజకవర్గానికి తరలిస్తున్నారు అని అసత్యపు ప్రచారాలు చేయడం జరిగిందని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని, జివో ప్రకారం స్తాంబంపెల్లికి మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీనీ వేరే నియోజకవర్గానికి తరలిస్తే నేను దేనికంటే దానికి సిద్ధమని,సిద్దిపేటకు మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీ ఇక్కడ మంజూరు అయిన విధంగా ప్రజలను తప్పు దోవ పట్టించడం జరిగిందనీ,టైమ్,డేట్ చెప్పమని చెప్పండి ఎక్కడికంటే అక్కడికి వచ్చి ఈ విషయాన్ని నిరూపిస్తామని,ప్రజలను మభ్య పెట్టే పనులు మానుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

# హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత,నిర్మాణ సన్నాహక సమావేశం

**-కార్యకర్తలను కాపడుకుంటాం-కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు**


**-హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి,-నియోజకవర్గ బాధ్యుడు ప్రణవ్**

**జమ్మికుంట, మే3( ప్రజాజ్యోతి ):** పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి తెలిపారు... శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు. గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్





కోరారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తికృష్ణారెడ్డి, భగవాన్‌రెడ్డి,అన్నిమండలాలఅధ్యక్షులు,పట్టణఅధ్యక్షులు,మహిళాపట్టణ,మండలఅధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇల్లందకుంట,హనుమాన్ దేవాలయాల చైర్మన్ లు, డైరెక్టర్లు,సొసైటీ చైర్మెన్ లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్‌సేవాదళ్,సోషల్‌మీడియా ఇంచార్జిలు, అను బంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



మండల ప్రజా పరిషత్ కార్యాలయము కోనరావుపేట.

లేఖ సంఖ్య A/148 /2025 తేది:-03-05-2025

సర్క్యులర్

విషయము:-మం. ప్ర. ప కోనరావుపేట – కోనరావుపేట రాజీవ్ యువ వికాసము పథకము – పథకము అమలు చేయుట – దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహణ - గురించి.

సూచిక:- 1.శ్రీయుత జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల గారి ఆదేశాములు

***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆరు గ్యారంటీలలో ఒకటైన "రాజీవ్ యువ వికాసము" క్రింద రూ.లు 200001 లక్షల నుండి 300000 లక్షల యూనిట్ల మంజూరికై దరఖాస్తు చేసుకొన్న వారికి సూచిక లోని శ్రీయుత జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల గారి ఆదేశాల ప్రకారము కోనరావుపేట మం.ప్ర.ప.కార్యాలయములో తేది:05.05.2025 సోమవారము రోజున ఉదయము 11.00 గంటలకు మరియు 300001 లక్షల నుండి 400000 లక్షల యూనిట్ గారలకు తేది:06.05.2025 మంగళవారము రోజున ఉదయము 11.00 గంటలకు గ్రామాల వారిగా "మండల లెవల్ కమిటి" అద్వర్యములో ధృవ పత్రముల (సర్టిఫికెట్ల) పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించబడును.

కావున సమస్త గ్రామ పంచాయతీ కార్యదర్శులు RYVS పథకం క్రింద 200001 లక్షల నుండి 300000 లక్షల యూనిట్లకు మరియు 300001 లక్షల నుండి 400000 లక్షల యూనిట్ గారలకు గ్రామ పంచాయతీ పరిధిలో గల దరఖాస్తుదారులకు సమాచారము ఇచ్చి ధృవ పత్రముల (సర్టిఫికెట్స్) పరిశీలన/ఇంటర్వ్యూకు ఒరిజినల్ ధృవ పత్రములు మరియు జిరాక్స్ ఒక సెట్ తో హాజరగు విధముగా తగు చర్యలు తీసుకొనుటకు ఆదేశించడమైనది, ఇట్టి విషయములో ఎలాంటి అలసత్వము వహించినను తదుపరి చర్యలకు బాధ్యులగుదురని స్పష్టపరచనైనది.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మం. ప్ర. ప. కోనరావుపేట.

సమస్త పంచాయతి కార్యదర్శులు కోనరావుపేట మండలము గారలకు తగు చర్యకై
సమస్త గ్రామ ప్రత్యేక అధికారులు గారలకు
శ్రీయుత మేనేజర్ UBI కోనరావుపేట / బ్యాంక్ ఆఫ్ బరోడ కనగర్తి గారలకు సమాచార నిమిత్తము
శ్రీయుత సంబంధిత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యస్.సి/యస్.టి/ఇబిసి/రాజన్న సిరిసిల్ల గారలకు
శ్రీయుత ఉ.ము.కార్యనిర్వహణ అధికారి మరియు ప్రత్యేక అధికారి(RVYM) కోనరావుపేట మండలము గారికి
శ్రీయుత జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, రాజన్న సిరిసిల్ల గారికి
శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి వేములవాడ మరియు ప్రత్యేక అధికారి, మం.ప్ర.ప.కోనారావుపేట గారికి
శ్రీయుత జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల గారికి సమాచార నిమిత్తము సమర్పించనైనది
శ్రీయుత కోనరావుపేట మండల పాత్రికేయులు మరియు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా గారలకు సమాచారాము.

# రాజీవ్ యువవికాసం పథకం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూల నిర్వహణ

**కొనరావుపేట:మే.3(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రాజీవ్ యువవికాసం దరఖాస్తుదారులు 05/05/2025 సోమవారం రోజున ఉదయం 11.00 లకు కోనరావుపేట మండ ల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం కింద 2,00,001లక్షల నుండి 3,00,000లక్షల యూనిట్ల వరకు06-05-2025 మంగళవారం రోజున ఉదయం 11:00%ఖ౨% గంటలకు 3,00,001 లక్షల నుండి 4,00,000 లక్షల యూనిట్ల మంజూరికై దరఖాస్తు చేసుకున్న వారు మండల లెవల్ కమిటీ ఆధ్వర్యంలో ధ్రువ పత్రములు పరిశీలన ఇంటర్వ్యూ నిర్వహించబడును.కావున దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు వర్జినల్ ధ్రువపత్రములు మరియు జిరాక్స్ సెట్‌తో హాజరు కావాలని ఎంపీడీవో శంకర్ రెడ్డి తెలిపారు.

# ఎండలు, వడగాలుల నేపథ్యంలోప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.-ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలి..**
**-తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలి-తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలి..**
**-ఉదయం పూటనే బయట పనులు ముగించుకోవాలి-వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆసుపత్రికి వెళ్లాలి..**
**-విస్తృతంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి-ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి..**

**కరీంనగర్ బ్యూరో, మే 03, (ప్రజాజ్యోతి):** జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలనీ అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలనీ అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104 డిగ్రీలఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక్షంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని



**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

త్వరగా నీడ ప్రదేశానికి తీసుకు వెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు అలాగే చేస్తూ ఉండాలని సూచించారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ప్రకటన లో వెల్లడించారు.

# ఐఎన్టీయూసీతోనే కాంట్రాక్టర్ కార్మికుల హక్కులకు రక్షణ

**- ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న కాంట్రాక్టు కార్మికులు**

**రామగిరి, మే 03 (ప్రజాజ్యోతి) :** ఐఎన్టీయూసీతోనే కాంట్రాక్ట్ కార్మికుల హక్కులకు రక్షణ అని ఆర్జీ-3 ఇంచార్జ్ ఉడుత శంకర్ యాదవ్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని ఐఎన్టీయూసీ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఔట్సోర్సింగ్ లేబర్ యూనియన్ కార్యాలయంలో శనివారం ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేస్తూ ఆనందోత్సవంగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ జాగరి రజిత, బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తాటి సతీష్, సిద్ధం రామ్ నారాయణ, బుద్ధార్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల సాధనలో ఐఎన్టీయూసీ పాత్ర మరువలేనిది

**- ఘనంగా ఐఎన్టీయూసీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు- ఓసీ-2 ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్**

**రామగిరి, మే 03 (ప్రజాజ్యోతి) :** కార్మిక హక్కుల సాధనలో ఐఎన్టీయూసీ పాత్ర మరువలేనిది ఆర్జీ-3 ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఓసి2 ఫిట్ సెక్రటరి రామిండ్ల.మనోహర్ అన్నారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టీయూసీ) 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్జీ-3 ఏరియా ఓసిపి-2 లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్ నేతృత్వం వహించాగా, యునియన్ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామిండ్ల మనోహర్ మాట్లాడుతూ, "ఐఎన్టీయూసీ గత 78 ఏళ్లుగా కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ కార్మిక సంక్షేమానికి అంకితమై, కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి, అనేక హక్కులు సాధించిన ఘనత ఐఎన్టీయూసీదేననీ, దేశవ్యాప్తంగా కార్మికుల నమ్మకానికి నాంది పలికిన యూనియన్‌గా గర్వించదగిన చరిత్ర ఉంది," అని తెలిపారు. ఐఎన్టీయూసీ స్థాపన రోజు సందర్భంగా జరిగిన ఈ వేడుకలో పలువురు నాయకులు కూడా తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బేస్ వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ కే.ఎన్. చారి మాట్లాడుతూ, "ఈ రోజు స్ఫూర్తిగా తీసుకొని కార్మికుల శ్రేయస్సు కోసం మరింత కృషి చేద్దాం," అన్నారు. సెంట్రల్ కమిటీ సభ్యులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజ్ కుమార్, భిక్షా నాయక్‌లు మాట్లాడుతూ, నేటి కార్మిక సమస్యలు , వాటి పరిష్కారానికి సంఘం తమ బాధ్యతను మరవకుండా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్, సేఫ్టీ కమిటీ మెంబర్ మండల రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు బుచ్చన్న, సంపత్, గిరవేణి కొమరయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్ బుద్దె సదానందం, తిరుపతి రెడ్డి, వర్క్‌షాప్ ఇన్‌చార్జులు వెంకన్న యాదవ్, అంజన్న, బత్తుల శంకర్, కందునూరి శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

**శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్**



**జమ్మికుంట, మే3( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శనిగారపు తిరుపతయ్య ఆధ్వర్యంలో శాంతి చర్చలను కోరుతూ సదస్సు నిర్వహించారు... ఈ సదస్సు కి ముఖ్యఅతిథిగా శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ హాజరై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు విద్యా, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు, శాంతికాముకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఉద్ఘటించారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా, రాజ్యాంగం అమలై 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ప్రజలకు కల్తీ లేని ఆహారము, నీరు, గాలి దొరికే పరిస్థితి లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందని, ఆ హక్కుల ప్రకారం వారు స్వయంపాలన అధికారం కలిగి ఉంటారని అన్నారు. అటువంటి గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వం ఏ పని చేపట్టదలిచినా వారి నిర్ణయానికి వ్యతిరేకంగా చేసే అధికారం లేదన్నారు. స్వయంగా ప్రభుత్వమే ఉల్లంఘిస్తూ ఆదివాసుల హక్కులకు విఘాతం కలిగించటం ప్రజాస్వామ్య బద్ధం కాదన్నారు. రాజ్యాంగం ప్రజలందరికీ గౌరవ ప్రదమైన జీవించే హక్కును వాగ్దానం చేసింది. అది ఆదివాసులకు, మావోయిస్టులకు, పోలీస్ వారికీ అందరికీ వర్తిస్తుంది. మేం శాంతి చర్చల కమిటీగా ఏర్పడి మావోయిస్టులకూ, కేంద్ర ప్రభుత్వానికీ హింసను విడనాడాలని విజ్ఞప్తి చేశాం. మావోయిస్టులు ఒక వారం వ్యవధిలో స్పందించి, మా వైపునుండి తుపాకులు వినియోగించమని, చర్చల ద్వారా శాంతి ఏర్పడటానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. మేము తుపాకులు వాడం, చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రకటించి, నెల రోజుల నుండి వారు దానికి కట్టుబడి ఉంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం వారిని చుట్టుముట్టి చంపి వేయటానికి మరిన్ని బలగాలను పంపటం ఏ రకంగానూ ధర్మం కాదన్నారు. అది రాజ్యాంగ ధర్మం కాదు, నైతిక ధర్మం కాదు, ఆధ్యాత్మిక ధర్మం కూడా కాదన్నారు...ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, బేషరతుగా మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. చర్చల సమయంలో మీరు ఏ రకమైన షరతులైనా పెట్టండి, కానీ చర్చలకు ముందు షరతులు పెట్టడం భావ్యం కాదన్నారు. వెంటనే కర్రెగుట్టలలో చత్తీస్ ఘడ్ లో మోహరించిన బలగాలను మావోయిస్టులను చంపటానికి పంపకూడదని, చర్చల ప్రక్రియను ప్రారంభించాలని అందుకోసం ప్రజలు ప్రజాస్వామికవాదులు తమ గొంతును విప్పాలని అన్నారు. సదస్సులో ఈ అంశాలనే తీర్మానాల రూపంలో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, మొలుగురు సదయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పింగళి రమేష్, తక్కలపల్లి రాజేశ్వరరావు, పొడేటి రామస్వామి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, సిపిఐ ఎం నాయకులు వాసుదేవరెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు బదావత్ రాజు, టి హరికృష్ణ, పందిళ్ళ రంజిత్ కుమార్ లు, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుంటి సామ్రాజ్యం, మోహన్ లు, బి ఎస్ పి నాయకులు దొడ్డే సమ్మయ్య, డిటిఎఫ్ నాయకులు ఆవాల నరహరి, విద్యావేత్త పుల్లూరు సంపత్ రావు మరియు విద్యార్థి సంఘ నాయకులు సజ్జు, ఇమ్రాన్ ఆవాల హరిబాబు, శిరీష , స్రవంతి తో పాటు సదస్సుకు పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు.

# మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నీటి విడుదల

**కోనరావుపేట:మే. 3(ప్రజాజ్యోతి):**ఆదివారం రోజున మండలంలోని మల్కపేట రిజర్వాయర్ కుడి కాలువ నీటిని విడుదల చేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు కుడి కాలువ పరిధిలోని 12 గ్రామాలకు 25,654 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందనీ కోనసరావుపేట మండలంలోని మల్కపేట కనగర్తి నాగారం పల్లిమక్త సుద్దాల రామన్నపేట వేములవాడ మండలంలోని మారుపాక గ్రామాలకు కాలువ ద్వారా నీటి ఎద్దడి లేకుండా చేయడం జరుగుతుందనీ కాలువ యొక్క సామర్థ్యం 350 క్యూసెక్కులు తెలిపారు.

## మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక చేయూత



**కోనరావుపేట:మే.3(ప్రజా జ్యోతి):** అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు కలెక్టర్ ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్య ఆర్థిక కారణాలతో తాము ఇబ్బంది పడుతున్నామని తమను ఆదుకోవాలని ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తంగళ్ళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లవ్వ కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట కళావతి వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన సింగం నర్సయ్య విన్నవించారు.ఆయా కుటుంబాల స్థితిగతులు చూసి చలించిన కలెక్టర్ వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో ఆయా కుటుంబాల బాధ్యులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. వారంలోగానే తమకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా కుటుంబాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి



**జమ్మికుంట, మే 3 (ప్రజాజ్యోతి) :**తెలంగాణలో ఎండ తీవ్రత రోజు రోజుకు పెరగడం తో జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన నూక మధురమ్మ (70) అనే వృద్ధురాలు వడదెబ్బతో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మధురమ్మ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు రోజుల క్రితం వడదెబ్బతో అస్వస్థతకు గురికాగా తక్షణమే స్పందించిన కుటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన జమ్మికుంటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ కి తరలించి చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ కి పంపించగా చికిత్స పొందుతూ అక్కడే మృతి చెందినట్లు మృతురాలి కుమారులు నూక జగదీశ్వర్, శ్రీనివాస్ లు తెలిపారు.

## జమ్మికుంట నూతన తహశీల్దార్ రాజు కి సన్మానం



**జమ్మికుంట, మే3( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజును జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం అర్థిదారులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు... మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న మాట్లాడుతూ... భూ సమస్యలతో రైతు సోదరులు తహశీల్దార్ కార్యాలయం కు వస్తే అలసత్వం లేకుండా తక్షణమే పరిష్కరించాలని తహశీల్దార్ రాజును కోరారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ శ్యాం కుమార్, కందాల తిరుపతి, అర్థిదారులు మర్రి రాంరెడ్డి, ఎగిత అశోక్, మర్రి తిరుపతి, గుత్తి కుమార్, గౌడ శ్రీనివాస్, కొండూరి రవీందర్, సతీష్, శ్రీనివాస్, మోహన్, పాపిరెడ్డి, అర్థిదారులు తదితరులు పాల్గొన్నారు..

# శాపంగా మారిన సహజీవనం

**- మద్యం మత్తులో హత్య.- ఇటుకతో దాడి - మహిళా మృతి**



**రామగిరి, మే 03 (ప్రజాజ్యోతి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో ఓ హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. సహజీవనం చేస్తున్న మహిళను ఆమె భాగస్వామి మద్యం మత్తులో దారుణంగా హత్య చేసిన సంఘటన కల్లోలం రేపుతోంది. మృతురాలు తూర్పాటి సమ్మక్క (45) గా, హంతకుడిగా నిందితుడిగా ఉన్న వ్యక్తి కనకరాజు అని పోలీసులు గుర్తించారు. రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఐబీ తాండూరు గ్రామానికి చెందినతూర్పాటి సమ్మక్క, గతంలో ఆమెకు వివాహమై భర్త, పిల్లలుండగా వారిని వదిలేసిన ఆమె, కన్నెపల్లికి చెందిన పత్తి.కనకరాజుతో గత కొన్ని నెలలుగా సహజీవనం చేస్తూ సంచార జీవనం కొనసాగిస్తుంది. కనకరాజు కూడా తన భార్య, పిల్లలను విడిచి సమ్మక్కతో కలిసి సహజీవనం చేస్తూ, రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చేరి, సమ్మక్కకు వరసకు బాబాయ్ అయిన భిక్షపతి ఇంటికి చేరి చెత్త సేకరిస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగగా, కనకరాజు సమ్మక్కపై సిమెంట్ ఇటుకతో దాడికి పాల్పడి, ఆమెను అక్కడికక్కే హతమారి పరారైనట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై మృతురాలి తమ్ముడు తూర్పాటి.మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నీట్ పరీక్షకు పటిష్ట బందోబస్తు

**పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం**




**కరీంనగర్ క్రైం,మే 03,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న నీట్ (యుజి) పరీక్ష కోసం పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం శనివారం తెలిపారు.ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుందన్నారు.కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఈ పరీక్ష క్రింద తెలిపిన 07 కేంద్రాలను నిర్వహించబడుతుందని తెలిపారు.150 మంది పోలీసు అధికారులను ఈ బందోబస్తు కొరకు కేటాయించా మన్నారు.ఏసీపీ మాధవిని ఈ పరీక్షకు నోడల్ అధికారిగా నియమించా మన్నారు. ఫ్రిస్కింగ్ బృందాలు, పెట్రోలింగ్,ప్రశ్నపత్రాలకు సాయుధ ఎస్కార్ట్,రిసెప్షన్ సెంటర్ వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మొదలగు బందోబస్తుఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశామని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖ తరుపున అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు,

## వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



**కోనరావుపేట:మే.3(ప్రజాజ్యోతి):**
కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు ను ఆలయ కమిటీ, గ్రామస్తులు ఈరోజు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈనెల 7న ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెన్నమనేని వంశీ కృష్ణ తెలిపారు. బ్రహ్మంగారి కళ్యాణానికి హాజరై ఆ దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ కాసారపు శ్రీనివాస్,నాయకులు రామచంద్రం, రవి గౌడ్, కుంట్ల శ్రీనివాస్, పర్శరాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ



**రామగిరి, మే 03 (ప్రజాజ్యోతి) :**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో ఓ నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమం కోరండ్ల లింగా రెడ్డి, లత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, “సహాయం చేయడం వల్ల కలిగే ఆనందం మరే పనిలో కనిపించదనీ, సామాజిక మాధ్యమాల ద్వారా ఇలాంటి కార్యక్రమాలను చూసి మరింత మందికి స్ఫూర్తిగా తీసుకొని నిరుపేదలకు సాయం అందించడమే మా ఆశయం అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి మూలకారణమైన కుటుంబ పరిస్థితిని చిట్టంపల్లి మహేష్ గుర్తించి, లయన్స్ క్లబ్ టీంకు తెలియజేయడంతో సహాయాన్ని అందించిన కోరండ్ల దంపతుల్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మూరి శ్రీనివాస్, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్, చిట్టంపల్లి మహేష్, కొట్టే స్వామి, కంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా మురళి

రామగిరి, మే 03 (ప్రజాజ్యోతి) : సెంటినరీ కాలనీలోని రత్నాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా కొత్తగా మురళి శనివారం విధులలో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ ఆశిష్ నాగపూర్ బ్యాంకుకు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో వైజాగ్ నుండి మురళి బదిలీపై వచ్చారు.

## ప్రజారోగ్య విభాగం అధికారుల తనిఖీలు

**నాణ్యత లోపంతో నడుపుతున్న రెస్టారెంట్ కు, నిషేధిత ప్లాస్టిక్ వాడుతున్న కిరణ షాప్ కు వి జరిమానాలు**

**జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి) మే 3:** రామగుండం నగర పాలక సంస్థ



ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం వివిధ చోట్ల తనిఖీలు నిర్వహించి నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో శాన్వి ఫామిలీ రెస్టారెంట్ కు పది వేల రూపాయలు , నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణా దుకాణానికి రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

**వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం**

**పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్ మే3(ప్రజాజ్యోతి):** క్రీడలతో శారీరక అభివృద్ధితోపాటు, మానసిక ప్రశాంతత ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన వేసవి కోకో, వాలీబాల్ శిక్షణ శిబిరాలను పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. సీఎం కప్పేట రాష్ట్రవ్యాప్తంగా పోటీల నిర్వహించి యువతను ప్రోత్సహించింది అన్నారు. చదువుతోపాటు క్రీడలను భాగంగా ఎంచుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకొని క్రీడల్లో రాటుదేలాలని తెలిపారు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు సుల్తానాబాద్ లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నాయకులు గాజుల రాజమల్లు సాయిరి మహేందర్, ముత్యాల రవీందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఆమిరిశెట్టి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, అమీర్ శెట్టి రాజలింగం, అంతర్జాతీయ క్రీడాకారుడు కోకో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, వాలీబాల్ కోచ్ ప్రవీణ్ తదితరులున్నారు.

# దంచి కొడుతున్న ఎండలు..

**సిరిసిల్ల:**
ఎండలు దంచి కొడుతున్నాయి.. సూర్యుడి ప్రతాపానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండడంతో మధ్యాహ్నం వేళల్లో రోడ్లపై జనసంచారం లేక నిర్మానుష్యంగా మారుతున్నాయి. జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకు పైనే నమోదవుతూ ఆరెంజ్ జోన్‌లో సిరిసిల్ల నిలుస్తోంది. జిల్లాలో మండలాల్లో ప్రాంతాల వారీగా ఎండ తీవ్రత వేర్వేరుగా ఉంటోంది. ఆటోమేటిక్ వెదర్ స్టేషన్‌ల ద్వారా వాతావరణ శాఖ లెక్కలు వేస్తూ హెచ్చరికలు జారీ చేస్తోంది. జిల్లాలో శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 43.8 డిగ్రీలు నమోదైంది. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. జిల్లాలో ఉదయం 9 దాటిందంటేనే ఎండ వేడికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు రావడానికి జనం జంకుతున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు మండల కేంద్రాల్లో జన సంచారం లేక ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతాలు వెలవెలబోతున్నాయి. శనివారం మధ్యాహ్నం జిల్లాలో రుద్రంగిలో 43.8, చందుర్తిలో 43.7, కోనరావుపేటలో 43.7, ఎల్లారెడ్డిపేటలో 43.7, గంభీరావుపేటలో 43.7, వేములవాడ రూరల్‌లో 43.6, బోయినపల్లిలో 43.6, వీర్నపల్లిలో 43.3, ఇల్లంతకుంటలో 41.8, ముస్తాబాద్‌లో 41.6, సిరిసిల్లలో 41.5, వేములవాడలో 41.1, తంగళ్లపల్లిలో 40.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**ఎండ మండలానికో తీరు..**
జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ గరిష్ఠ ఉష్ణోగ్రత 43.8 దాటింది. మండలాలు, ప్రాంతాల్లో ఉష్ణోగ్రతల్లో తేడాలు ఉంటాయి. ఎండను ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల ద్వారా అధికార యంత్రాంగం లెక్కిస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 21వెదర్ స్టేషన్లు ఉన్నాయి. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిరిసిల్ల పట్టణం, పెద్దూర్, కోనరావుపేటలో మర్తనపేట, చందుర్తిలో మర్రిగడ్డ, వేములవాడ రూరల్‌లో వట్టెంల, మల్లారం, వీర్నపల్లి మండలంలో వీర్నపల్లి, తంగళ్లపల్లి మండలంలో నేరెళ్ల, ఇల్లంతకుంట మండలంలో కందికట్కూర్, ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్, ముస్తాబాద్ మండలం అవునూర్, నామాపూర్, వేములవాడ మండలంలో నాంపల్లి, కోనరావుపేట మండలంలో నిజామాబాద్, రుద్రంగి మండలంలో రుద్రంగి, మానాల, గంభీరావుపేట మండలంలో గజసింగవరం, గంభీరావుపేట, బోయినపల్లి మండలంలో బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలంలో ఎల్లారెడ్డిపేటల్లో ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లు ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో తెలంగాణ డెవలప్‌మెంట్, ప్లానింగ్ సొసైటీ(టీజీడీపీఎస్) నిర్వహణలో జిల్లాల వారీగా సగటు ఉష్ణోగ్రతలు లెక్కిస్తుంది. ఉష్ణోగ్రతల్లో 45 డిగ్రీలు వస్తే హెచ్చరికగా, 40-45 డిగ్రీలు వస్తే అప్రమత్తం, 35-40 జాగ్రత్త, 35ఉంటే హెచ్చరికలేనిదానిగా గుర్తిస్తారు. ఉష్ణోగ్రత లెక్కలను బట్టి ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేయడం, దానికి అనుగుణంగా చర్యలు చేపడుతారు. ఆరెంజ్ అలర్ట్‌లో పేర్కొన్న జిల్లాలో పలు సూచనలు చేస్తుంటారు.

**నిర్మానుష్యంగా ప్రాంతాలు..**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జిల్లా కేంద్రంలో ఎప్పుడూ రద్దీగా ఉంటే పాతబస్టాండ్, గాంధీచౌక్, పెద్దబజార్, కూరగాయల మార్కెట్, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, వెంకంపేట ప్రాంతాలు మధ్యాహ్నం వేళల్లో నిర్మానుష్యంగా మారుతున్నాయి. శనివారం జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41.1డిగ్రీల నుంచి 43.8 డిగ్రీల వరకు వివిధ వెదర్ స్టేషన్‌లలో నమోదైంది. వైద్యులు ప్రజలు బయటకు వెళ్లే ముందు జాగ్రతలు పాటించాలని సూచిస్తున్నారు. తెలుపు రంగు పలుచటి వస్త్రాలు ధరించాలని, తలపై టోపీ, లేదా రుమాలు చుట్టుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ వంటివి తాగాలని సూచిస్తున్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే చల్లటి ప్రాంతానికి తీసుకెళ్లాలని తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తూ ఉండాలని, వైద్య సేవలందించాలని సూచిస్తున్నారు. ఎండనుంచి ఇంటికి రాగానే నిమ్మరసం, కొబ్బరినీళ్లు, నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. చర్మం పొడిబారకుండా చూసుకోవాలని, డీహైడ్రేషన్‌కు గురికాకుండా, శరీరంలో తేమ కోల్పోకుండా చూసుకోవాలని, మాయిశ్చరైజింగ్ క్రీములు వాడాలని సూచిస్తున్నారు.

## నేడు పులుకుర్తిలో ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం

**- 6వ మహాయజ్ఞం కు ఏర్పాట్లు - భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానం - హాజరు కానున్న ప్రముఖులు**



శనివారం ప్రాతః కాల మండప పూజలు అనంతరం లక్ష్మీనారాయణ సహిత కమలాత్మిక మహాలక్ష్మి హోమం నిర్వహించారు. ఆదివారం 1,116 మంది దంపతులచే మహాయజ్ఞం అనంతరం పూర్ణాహుతి ఆశీర్వచనం చేయనున్నారు. హోమం చేయాలనే సంకల్పం కలిగి ఉన్న సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ట్రస్ట్ సభ్యులు కోరారు.

**దామెర, మే 03 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో నేడు 1,116 మంది దంపతులచే ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు శ్రీ బాల మానస మహా విద్యాపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని తెలిపారు. శ్రీ గణపతి సహస్ర మోదక వాసవి కన్యకా పరమేశ్వరి మహాలక్ష్మి సహిత ధన్వంతరి సహిత హనుమాన్ 6వ మహాయజ్ఞం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పులుకుర్తి గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న "శ్రీ బాల మానస మహా విద్యాపీఠం - పులుకుర్తి" వారి ఆధ్వర్యంలో ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు. 3వ తేదీ

**హాజరు కానున్న ప్రముఖులు..**నేడు పులుకుర్తి లో ధన్వంతరి సహిత హనుమాన్ మహాయజ్ఞం వీక్షించడానికి ముఖ్య అతిథులుగా పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణ గౌడ్, డీఎస్పి జూపల్లి శివరామయ్య, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాస్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్, హనుమకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తోట సురేష్, వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ హాజరు కానున్నట్లు శ్రీ బాల మానసా మహావిద్యా పీఠంస్వామీజి శిష్య బృందంమరియు పడకంటి జ్యోతిఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షురాలు తెలిపారు.